క్లుప్తంగా

ప్రజాసంక్షేమమే లక్ష్యం



వర్ధన్నపేట : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. తన క్యాంపు కార్యాలయంలో పర్వతగిరి, ఐనవోలు మండలాలకు చెందిన 54 మందికి సీఎంఆర్ ఎఫ్ చెక్కులను మంగళవారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు అండగా సీఎం ఆర్ఎఫ్‌తో ఆపన్న హస్తం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు ఉంటే డయల్ యువర్ ఎమ్మెల్యే 80961 07107 నం బర్‌కు ఫోన్ చేస్తే పరిష్కారానికి కృషిచేస్తా మన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపా ధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, పాక్స్ చైర్మన్ గొర్రె దేవేందర్, మండల అధ్యక్షుడు జటిత్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో శిక్షణ

గీసుకొండ : మండలంలోని వంచనగిరిలోని కేజీబీవీలో ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, ఆదర్శ పాఠశాలల్లో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఏఎస్ఎంలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు మంగళవారం శిక్షణ తరగతు లను నిర్వహించారు. పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. అలాగే స్కూల్ కాంప్లెక్స్ హెచ్ ఎంలకు మధ్యాహ్న భోజన తయారీ, విద్యార్థు లకు అందించడంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్ర మంలో రిసోర్స్‌పర్సన్ ఆచార్య ప్రద్యుమ్న, కోఆర్డినేటర్లు ఫ్లోరెన్స్, విజయ్‌కుమార్, వేణు గోపాల్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

సంగెం : మండలంలోని చింతలపల్లి స్టేషన్‌లో చేపట్టిన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి కొండా దంపతుల సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొల్లం శివ మంగళ వారం రూ.25 వేల 116 విరాళంగా అందజే శారు. ఈ మేరకు ఆయన ఆలయ కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు కుమారస్వామి, రాజు, రవీందర్, శ్యామ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసై వ్యక్తి మృతి

నెక్కొండ : మద్యానికి బానిసైన వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై మహేందర్ కథనం ప్రకారం... నల్లబెల్లి మండలంలోని బజ్జుతండాకు చెందిన వాంకు డోతు బద్య (38) మద్యానికి బానిసై కుటుం బానికి దూరంగా ఉంటున్నాడు. నెక్కొండ మండలంలో చిత్తు కాగితాలు సేకరిస్తూ వచ్చిన డబ్బుతో మద్యం సేవిస్తూ అనారోగ్యానికి గుర య్యాడు. ఈ క్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠ శాల వద్ద బద్య మృతి చెంది ఉండగా స్థానికుల సమాచారంతో పోలీసులు చేరుకుని మృతదే హాన్ని పోస్టుమార్టానికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



నల్లబెల్లి : విద్యుదాఘాతానికి గురై దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని కొండా పురంలో మంగళవారం చోటు చేసుకుంది. వివ రాలిలా.. గ్రామానికి చెందిన రాజబోయిన రమేశ్ సాకుతున్న దుక్కిటెద్దు మేతకు వెళ్లిన సమయంలో ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైరు తాకడం తో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృ తి చెందింది. దుక్కిటెద్దు మృతితో తనకు సుమారు రూ.70 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు విలపించాడు.

గీత కార్మికుడికి గాయాలు

సంగెం : తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడి గాయాలైన ఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. లోహితకు చెందిన గీత కార్మికుడు ముంజాల శ్రీనివాస్ కులవృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడిపోయాడు. శ్రీనివాస్‌ను వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఆర్థికసాయం

గీసుకొండ : మండలంలోని నందనాయక్ తండాకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు బాదావత్ లలిత ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు అల్లం బాలకిశోర్‌రెడ్డి రూ.5 వేల సాయం అం దజేశారు. ఆయన పంపించిన నగదును బాధిత కుటుంబానికి నాయకులు అల్లం మల్రెడ్డి, వీరగోని రాజ్‌కుమార్ అందజేశారు.

‘ఎస్సీ హాస్టల్‌కు మార్చాలి’

నల్లబెల్లి : బీసీ హాస్టల్‌కు నూతన భవనం ఏర్పాటు చేసే చేసే వరకు విద్యార్థులను ఎస్సీ హాస్టల్‌కు మార్చాలని కోరుతూ జిల్లా సంక్షేమ అధికారి పుష్పలతకు ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యద ర్శి బొట్ల పవన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం పవన్ మాట్లాడారు. బీసీ హాస్టల్ భవనం శిథిలావ స్థకు చేరడంతో విద్యార్థులు భయాందోళనకు గురౌతున్నారని చెప్పారు.

‘జామాయిల్’ తొలగింపులో నిర్లక్ష్యం

- ఏపుగా పెరిగిన 3 వేల చెట్లు
- అనుమతికి ఉన్నతాధికారులకు నివేదిక



తొలగింపు దశలో ఉన్న జామాయిల్ చెట్లు

ఖానాపురం : జామాయిల్ మొక్కలు నాటారు.. అవి ఏపుగా పెరిగాయి.. వాటిని తొలగించాల్సిన సమయం మించిపోయినా అధికారులు పట్టించు కోవడం లేదు. చెట్లను తొలగించి నిధులను సమకూర్చి పాఠశాలకు వినియోగించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

మండలంలోని ధర్మరావుపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో 2016 జులైలో హరితహారంలో భాగంగా తహసీల్దార్ల సంఘం ఆధ్వర్యంలో మూడెకరాల్లో 4 వేల మొక్కలు నాటారు. ఇందులో 3400 మొక్కలు జామాయిల్, 100 మామిడి, 500 టేకు మొక్కలను నాటగా ఇందులో జామాయిల్ మొక్కలను సైతం నాటించగా 3500 మొక్కలు బతికాయి. వాటిని కాపాడేందుకు నాడు ప్రత్యేకం గా కార్మికుడిని ఏర్పాటు చేయడటంతో ప్రస్తుతం 3 వేల మొక్కలు చెట్లుగా భారీ సైజులో పెరిగి తొలగింపు దశకు చేరుకున్నాయి. అయినా సంబంధిత శాఖల అధికారులు వాటిని తొలగించే దిశగా చర్యలు చేపట్టకపోవడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జామాయిల్ మొక్కలను తొలగించి సమకూరిన నిధులను పాఠశాల అభివృద్ధికి కేటాయించాలన్న ప్రజా కాంక్షను అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ఇకనైనా జామాయిల్ చెట్లు తొలగించి రానున్న వనమహోత్సవలో ఇతర రకాల మొక్కలు నాటించాలని ప్రజలు, యువత కోరుతున్నారు.

ప్రభుత్వానికి నివేదిక పంపాం

ధర్మరావుపేటలో నాటిన జామాయిల్ మొక్కలు ప్రస్తుతం ఏపుగా పెరిగిన విషయం వాస్తవమే. ప్రభుత్వ అనుమతి లేకుండా వాటిని తొలగిం చడం సాధ్యం కాదు. ఈ విషయమై ఉన్నతాధి కారులకు నివేదిక పంపించాము.

– పుప్పాల రవికిరణ్, ఎఫ్ఆర్ఓ, నర్సంపేట

జర్నలిస్టు అరెస్టు అప్రజాస్వామికం



నెక్కొండ : నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

నెక్కొండ : సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్టు అప్రజాస్వామికమని జర్నలిస్టులు అన్నారు. స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో మంగళ వారం జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జర్నలిస్టు శ్రీనివాసరావు అరెస్టును ఖండించారు. సాక్షి దినపత్రికపై కక్షసాధింపు చర్య లో భాగంగానే ఏపీ ప్రభుత్వం దాడులకు తెగబడు తోందని చెప్పారు. కార్యక్రమంలో జర్నలిస్టులు కుడికాల సుధాకర్, ఎలికెట్టి శ్రీనివాస్, పలుస పూర్ణచందర్, కుసుమ శ్రీనివాస్, బోళ్ల రంజిత్, సింగం అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

‘సాక్షి’పై దాడి దుర్మార్గం

సంగెం : ఆంధ్రప్రదేశ్‌లోని సాక్షి కార్యాలయాలపై టీడీపీ శ్రేణుల దాడి దుర్మార్గమని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి మహ్మద్ ఇస్మాయిల్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు కొమ్మి నేని శ్రీనివాస్‌రావు అరెస్టు చేయడాన్ని పత్రిక స్వేచ్ఛను హరించడంగా ఆయన అభివర్ణించారు. ప్రజల పక్షాన నిలిచే పత్రికలపై ప్రభుత్వాలు దాడు లకు తెగబడడాన్ని అన్ని వర్గాల ప్రజలు ఖండిం చాలని కోరారు. పత్రికలపై దాడి సిగ్గుచేటన్నారు.

సన్మానం



వర్ధన్నపేట : కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను మాజీ ఎమ్మెల్యే, బీజేపీ అనుబంధ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మంళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి వచ్చిన సంద ర్భంగా ప్రధాన్‌కు శ్రీధర్ ఆహ్వానం పలికి అభినంద నలు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

నమిండ్ల శ్రీనివాస్‌కు..



వర్ధన్నపేట : టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియ మితులైన సందర్భంగా నమిండ్ల శ్రీనివాస్‌ను కాం గ్రెస్ పార్టీ నాయకుడు, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేడ్కర్ సం ఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య, జిల్లా కోక న్వీనర్ జంగిలి భాస్కర్ శాలువాతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఎస్సై రాజేందర్‌కు..



రాయపర్తి : స్థానిక ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ముత్యం రాజేందర్‌ను బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. శుభాకాంక్ష లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ఆర్ఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రం గారెడ్డి, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, అక్బర్, పెండ్లి సుధాకర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, సిం హాద్రి, ఉబ్బని కిశోర్, ఉబ్బని మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



నర్సంపేట : మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు



నల్లబెల్లి : మాట్లాడుతున్న ఎంఈఓ అనురాధ

- మున్సిపల్ కమిషనర్ భాస్కర్

నర్సంపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మున్సిపల్ కమిషనర్ భాస్కర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మెప్మా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశానికి వారు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులున్నారని చెప్పారు. ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తోందని తెలిపారు. డిజిటల్ బోధన అందుబాటులోకి వచ్చిందన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ సారయ్య, మెప్మా అధ్యక్షు రాలు నీరజ, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని లెంకాలపల్లి స్కూల్ ఆవరణలో మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ అనురాధ మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని సూచించారు. సమావేశంలో ఏపీఎం సునీత, ఉపా ధ్యాయులు ప్రవీణ్, ప్రసాద్‌రావు, జకీర్, కృష్ణారెడ్డి, భారతి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయానికి భిన్నంగా వార్డుల విభజన

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రవీందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి

నర్సంపేట : స్థానిక మున్సిపాలిటీలో ప్రజాభిప్రా యానికి భిన్నంగా వార్డుల విభజన జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రైతు సమన్వయ సమితి మాజీ రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశా నికి రవీందర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. నాడు అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంజూరు చేయించిన నిధులతోనే అభివృద్ధి జరిగిందన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక కుట్ర పూరితంగా వార్డుల విభజన చేశారని ధ్వజమెత్తారు. శాస్త్రీయ పద్ధతిలో వార్డుల విభజన జరగాలని కోరుతున్నట్లు తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. సమావేశంలో కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకు లు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు మోతె జయపాల్‌రెడ్డి, మచ్చిక నర్సయ్య, బండి రమేశ్, రాంప్రసాద్, కడారి కుమారస్వామి, బండి ప్రవీణ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నర్సంపేట : మండలంలోని ముగ్దుంపురం గ్రామస్తులు విలీన గ్రామాల వార్డుల విభజనతో చోటు చేసుకున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు మంగళ వారం వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడారు. ముగ్దుంపురం గ్రామాన్ని వార్డు విభజనలో భాగంగా ఆరు కిలో మీటర్ల పొడ వుగా 3, 4 వార్డులుగా చేశారని ఆందోళన వెలిబుచ్చారు. ముగ్దుంపురం, రాజపల్లి గ్రామాలను కలిపి రెండు వార్డులుగా ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఓదయ్య, కుమారస్వామి, గోపి, అశోక్, రమేశ్, వీరన్న, కట్టయ్య, రవి, కుమారస్వామి, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి

- ఏఈ ఫణీంద్ర, సీసీ కొమురయ్య

వర్ధన్నపేట : విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ఆటపాటల్లోనూ రాణించాలని ఆర్‌డబ్ల్యూ ఎస్ ఏఈ ఫణీంద్ర, డీఆర్‌డీఏ సీసీ గోలి కొము రయ్య ఆకాంక్షించారు. మండలంలోని నల్లబెల్లి రాంధన్‌తండా, ఉప్పరపల్లి, చెన్నారం, కట్ర్యాల, కడారిగూడెం, ఇల్లంద, తదితర గ్రామాల్లో స్నేహ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా గ్రామ ఐక్య సం ఘాల ప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి వారు అతిథులుగా హాజరై క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అలాగే జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన నల్లబెల్లికి చెందిన గోలి సింధూజను ఆమె తల్లిదండ్రులతోపాటు సన్మానించారు. ఈ సందర్భంగా ఫణీంద్ర, కొమురయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం వేణు, వీఓఏలు స్రవంతి, సుమన్, లావణ్య, మమత, కారోబార్లు సుధాకర్, రాజు, స్నేహ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారి ఇబ్బంది పెట్టాడు..

- దంపతుల ఆవేదన



వివరాలు తెలుపుతున్న బాధిత దంపతులు

వర్ధన్నపేట : ఓ పోలీసు అధికారి దురుసు ప్రవర్తన తో దంపతులు ఇబ్బంది పడిన సంఘటన స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. సోమవారం రాత్రి బాలకృష్ణ తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ద్విచక్రవాహనంపై కాశిబుగ్గ నుంచి రామవరం వెళ్తుండగా వర్ధన్నపేట శివారులో డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో ఆపి పిల్లల ముందే ఎస్సై దుర్భాలాడారు. అనంతరం దంపతులను అక్కడే వదిలేసి బాలకృష్ణ ద్విచక్ర వాహనాన్ని పోలీస్‌స్టేషన్ తరలించారు. ఈ విష యమై బాధిత దంపతులు మాట్లాడిన వీడియోలు వైరల్‌అయ్యాయి. సదరు పోలీసు అధికారి కొద్ది రోజుల క్రితం కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ పేరుతో మండలం తిరుమలాయపల్లికి చెందిన సుధాకర్ ఆస్పత్రికి వస్తున్న క్రమంలో దురుసుగా ప్రవర్తిం చాడు. మూడు గంటల పాటు పోలీస్‌స్టేషన్‌లో కూర్చోబెట్టిన ఘటన చర్చనీయాంశమైంది. ఇప్ప టికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరు తున్నారు.

‘సఖి’ సేవలను వినియోగించుకోవాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న స్వప్న, మౌనిక, తదితరులు

దుగ్గొండి : మహిళలు, బాలికల రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న సఖి కేంద్రాల్లో లభి స్తున్న సేవలను వినియోగించుకోవాలని కేస్ వర్కర్లు స్వప్న, మౌనిక కోరారు. మండలంలోని కేశవాపురం, నాచినపల్లి గ్రామాల్లో డ్వాక్రా స్వయం సహాయక సంఘాల మహిళలకు మంగళవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడారు. గృహహింస, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళ లకు సఖి కేంద్రంలో ఉచిత న్యాయ, పోలీసు, వైద్య, తాత్కాలిక వసతి, తదితర సదుపాయాలు లభిస్తాయని చెప్పారు. సమస్యలు ఎదుర్కొంటున్న బాలికలు, మహిళలు టోల్ ఫ్రీ నంబర్ 181కు ఫోన్ చేసి సాయం పొందాలని తెలిపారు. అనంతరం సఖి సేవలపై ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమం లో సీసీ సంధ్యారాణి, వీఓఏలు రజిత, లక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారమే ధ్యేయం



నల్లబెల్లి : దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్‌డీఓ



రాయపర్తి : మాట్లాడుతున్న ఆర్‌డీఓ

- నర్సంపేట ఆర్‌డీఓ ఉమారాణి

నల్లబెల్లి : భూసంబంధిత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని నర్సంపేట ఆర్‌డీఓ ఉమారాణి తెలిపారు. మండలంలోని నాగరాజుపల్లిలో మంగళ వారం నిర్వహించిన సదస్సుకు ఆమె హాజరై దరఖాస్తుల స్వీకరణను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో వివరాల నమోదు, ఇతర ఎలాంటి సమస్యలున్నా రైతులు దరఖాస్తులు అందజేయా లని సూచించారు. సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి అర్హులందరి సమస్యలూ సత్వరమే పరిష్కరిస్తారని చెప్పారు. భూభారతి చట్టాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని పెర్కవేడు, కొత్తూరు గ్రామాల్లో నిర్వహించిన సదస్సులను వరంగల్ ఆర్‌డీఓ సత్యపాల్‌రెడ్డి సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూసమస్య లు ఎదుర్కొంటున్న రైతులందరూ దరఖాస్తు ఇవ్వా లని సూచించారు. దరఖాస్తులను సత్వరమే పరిష్క రిస్తామని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, స్టాటి స్టికల్ అసిస్టెంట్ కిరణ్‌కుమారి, ఎంఆర్ఐ కొయ్యడ చంద్రమోహన్, ఏఆర్ఐ వీరస్వామి, సర్వేయర్ వెంకట్, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్ నాయక్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలి



నెక్కొండ : భూమి పూజ చేస్తున్న రంజిత్‌రెడ్డి



గీసుకొండ : లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

గీసుకొండ: ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించు కోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. మండలంలోని మొగిలిచర్ల, గొర్రెకుంటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల సొంతిం టి కల నెరవేరుతోందని చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ రియాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు కొండేటి కొమురారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని రెడ్లవాడ శివారు పిట్టకాలుబోడుతండాలో ఇంది రమ్మ ఇంటి నిర్మా ణానికి టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి భూమిపూజ చేసి మాట్లాడారు. లబ్ధిదారులు నిబం ధనల మేరకు ఇళ్లు నిర్మించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని భాంజీపేటలో ఇళ్లు మంజూరైన వారికి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బీమగాని చిన్నమల్లయ్య, మాజీ సర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రొసీడింగ్ ప్రతాలు అందజేసి మాట్లాడారు.

పంట మార్పిడితో అధిక దిగుబడులు



నర్సంపేట : మాట్లాడుతున్న శాస్త్రవేత్త వెంకట్‌రెడ్డి



నెక్కొండ : సమావేశంలో మాట్లాడుతున్న భార్గవి



సంగెం : మాట్లాడుతున్న శాస్త్రవేత్త ఓంప్రకాశ్

- శాస్త్రవేత్తలు వెంకట్‌రెడ్డి, మానస

నర్సంపేట రూరల్ : పంట మార్పిడితో అధిక దిగు బడులు సాధించొచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ వెంకట్‌రెడ్డి, డాక్టర్ మానస తెలిపారు. నర్సంపేట మండలంలోని బాంజీపేట గ్రామ పం చాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’ కార్యక్ర మానికి వారు అతిథులుగా హాజరై మాట్లాడారు. రైతులు ఏటా పంట మార్పిడి చేస్తే తెగుళ్ల నివార ణకు బాటలు పడతాయని చెప్పారు. భూసార పరీక్షలు, అధికారుల సూచన మేరకు పంటల సాగు చేయాలని సూచించారు. తక్కువ నీరు వాడకంతో ప్రయోజనాలు వానాకాలంలో సాగు చేయాల్సిన పంటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి (ఏఓ) కృష్ణకుమారి, ఏఈఓలు శ్యామ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలోని నాగారంలో నిర్వహిం చిన కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ భార్గవి మాట్లాడారు. రసాయిక ఎరువు లు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించి భూసారం కాపాడాలని చెప్పారు. సమావేశంలో శాస్త్రవేత్త అర్చన కారుణి, ఏఓ నాగరాజు, ఏఈఓ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని గాంధీనగర్‌లో నిర్వహిం చిన కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఓంప్రకాశ్ మాట్లాడారు. రైతులు పంటల సాగు కోసం అవస రానికి మించి రసాయనిక ఎరువులు వాడొద్దని చెప్పారు. యూరియా అవసరమైన మేరకే వినియో గించాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వాడ కాన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త అశ్విని, ఏఓ యాకయ్య, ఏఈఓ కార్తీక్, పంచాయతీ కార్యదర్శి శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులతో ఉమాదేవి, మాధవరెడ్డి, తదితరులు

- శాంతి సమాఖ్య అధ్యక్షురాలు ఉమాదేవి

సంగెం : పౌష్టికాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని శాంతి మండల సమాఖ్య అధ్యక్షురాలు గాయపు ఉమాదేవి తెలిపారు. మండ లంలోని కాట్రపల్లిలో మంగళవారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. కిశోర బాలికల ఆరోగ్యం, ఇతర అంశాలపై వివరించారు. కిశోర బాలికలు ఆహార నియమాలు పాటించాలని సూచించారు. ఆకుకూరలు, పప్పు దినుసులు, తదితర పౌష్టికాహార పదార్థాలపై చైతన్యవంతం చేశారు. ఈ సందర్భంగా ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థిని సమ్మెట సాహిష, పదో తరగతిలో ఉత్తమ మార్కులు పొందిన తంగెళ్ల లహరిలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి నగదు ప్రోత్సాహకం అందించి అభినందించారు. కార్యక్రమంలో జీపీ కార్యదర్శి శ్రీలత, భద్రకాళి వీఓ అధ్యక్షురాలు అనూష, వీఓఏ సమ్మెట కృష్ణవేణి, మిల్కూరి రజిత తదితరులు పాల్గొన్నారు.